## 2006: తెలుగు చిత్రాల రివ్యూ - by శశి

Back Home

ఈ పేజీని పంపండి

2006 సంవత్సరం ఎప్పటి లాగే కొన్ని హిట్లు మిగితా ఫట్లతో సాగింది. మొత్తం మీద తెలుగు సినీ పరిశ్రమని శ్రమ పడనీయకుండా ప్రేక్షకులు విజయవంతం చేసిన సినేమాలే ఈ వాదనకి నిదర్శనం. ఒక పక్షాన లక్ష్మి, పోకిరి, శ్రీ రామదాసు, విక్రమార్కుడు, రణం,అందాలా రాముడూ, భాగ్యలక్ష్మి బంపర్ డ్రా లాంటి routine చిత్రాలు ఘన విజయం సాదించాయి. మారో పక్షానా గ్రహణం, బొమ్మరిల్లు, పెళ్ళైన కొత్తలో, అమ్మ చెప్పింది లాంటి వైవిధ్యమైన చిత్రాలు.

వీటిలో బొమ్మరిల్లు తెలుగు ప్రేక్షక జనులని అత్యంతంగా ఆకట్టుకుంది. పెళ్ళైన కొత్తలో కొంచం కొత్తగా అనిపించేసరికి ఓ మోస్తారుగా నడిచింది (నడుస్తోంది !!). గోదావరి లాంటి చిత్రాలు విదేశాల్లో చురుగ్గా వాసూళ్ళు చేసినా box-office లో అంతగా రాణించాలేకపోయాయి.

హత్యాకాండే పునాది ఈ సంవత్సరం సినిమాలకి అనడం అతిశయోక్తి కాదు! 40 కోట్ల వ్యాపారాం చేసిన పోకిరి కి, హిట్ గా రాణించిన లక్ష్మి, విక్రమార్కుడు, రణం మొదలగు చిత్రాలకి ఊపిరి హత్యకాండే. అదే పునాది పై సిల్లుదామ్మని వచ్చిన మిగితా చిత్రాలు - అశోక్, అసాధ్యుడు, వీరభద్ర, స్టాలిన్ (ఒక మోస్తారు గా), సామాన్యుడూ, చిన్నోడూ, ఖతర్నాక్, ఆరు, రాజాబాబు, ధూల్ పెట్, బంగారం మున్నగునవి అంతాగా ఆకట్టుకోలేదు. బహుశా వీళ్ళు వయొలెన్స్ ని అంత డ్రమటిక్ గా చిత్రికరించలేకపోయరేమో!!

మరి కొన్ని హాస్యన్నే నమ్ముకొని మనని అలరించిన చిత్రాల్లో కితకితలు (EVV ట్రేడ్ మార్కు డబుల్ మీనింగ్ హాస్యం), ఒక V చిత్రం, సరదా సరదాగా, భాగ్యలక్ష్మి బంపర్ డ్రా లాంటివి వచ్చినా అంతాగా ఆడలేదు.

కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలూ మరీ అరుదైపోయాయి ఈ సంవత్సరం లో. బొమరిల్లు, గోదావరి, కొంత వరకు పెళ్ళైన కొత్తలో తప్ప నాకు ఒక పట్టాన గుర్తు రావడం లేదు ఇలాంటి సినిమాలు....

కొన్ని statistics :

తెలుగు చిత్రాలు - 110
అనువాద చిత్రాలు - 88

**అల్ట్రా మెగా సూపర్ డూపర్ హిట్** - పోకిరి, బొమ్మరిల్లు (40 కోట్ల కంటే ఎక్కువా గడించినవి)

**మెగా హిట్** - శ్రీ రామదాసు

**హిట్స్** - లక్ష్మి, విక్రమార్కుడు, గోదావరి, అందాల రాముడు, రణం, దేవదాస్, స్టాలిన్.

**ఏవరేజ్ చిత్రాలు** - కొక్కొల్లలు..

**ఆఫ్-బీట్ / వైవిధ్యభరిత చిత్రాలు** - హైదరాబాదీ నవాబ్స్, రాగం

ఎంజాయ్..

---

మీ సూచనలూ, అభిప్రాయాలూ రచయిత శశి కి తెలియచేయండి.